R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 153 శుక్రవారం 02 మే 2025 ఎడిటర్ : కొండా ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## కులగణనలో తెలంగాణను
# మోడల్ తీసుకోవాలి

- ఏడాదిలోగా ప్రక్రియ పూర్తి చేయాలి
- భారత్‌లో కులగణనపై మాట్లాడిన సీఎం రేవంత్
- కులగణనలో తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి
- కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేయాలని సూచన



కులగణనలో తెలంగాణ మోడల్ తీసుకోవాలని, ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కులగణన సమాజానికి ఎక్స్‌రే లాంటిదని రాహుల్ అన్నారని గుర్తు చేశారు.అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీ పంపాలని, కులగణనలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేయాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని, కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్ర అనుభవం వినియోగించుకోవాలని తెలిపారు."కులగణన చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ విషయంలో మొదట రాహుల్‌కు అభినందనలు చెప్పాలి. కులగణన కోరుతూ రాహుల్ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చాం. దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. కులగణన చేయాలని ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయి. కులగణన నిర్ణయం తీసుకున్న కేంద్రానికి ధన్యవాదాలు చెబుతున్నాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల - మిగతా 2 లో

## ఆర్టీసీ లో
# సమ్మె వద్దంటే వద్దు



- ఆర్టీసీ లో సమ్మె వద్దంటే వద్దు
- కార్మికులకు రేవంత్ వినతి
- హైదరాబాద్ ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి
- ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని
- దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది
- ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి

హైదరాబాద్ ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి అని కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. రవీంద్ర భారతిలో నేడు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, - మిగతా 2 లో

## ఉద్యోగం కాదు
# ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి



- యువతకు చంద్రబాబు పిలుపు
- భవన నిర్మాణ కార్మికుల పనుల కోసం భవన అనుమతులు తేలికగా పొందే వీలు
- కూటమి అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితం చేశాం
- భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే

ఏపీలో 175 ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు జిల్లాలో నారంపేట పార్కు వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. 50 ఎంఎస్‌ఎంఈ పార్కులను ఇక్కడి నుంచే ప్రారంభించామని.. మండలానికో ఎంఎస్‌ఎంఈ పార్కు తీసుకురావాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని తెలిపారు.నెల్లూరు జిల్లాలో ఎంఎస్‌ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. వర్చువల్‌గా 11 ఎంఎస్‌ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్‌ఎఫ్‌సీలు, 25 ఎంఎస్‌ఎంఈ పార్కులకు - మిగతా 2 లో

# ఇంకా భారత్‌లోనే పహల్గాం ఉగ్రవాదులు!




- దక్షిణ కశ్మీర్ అడవుల్లో దాక్కున్న ముష్కరులు!!
- దాడికి పాల్పడిన ఉగ్రవాదులు దేశం విడిచి పారిపోలేదన్న ఎన్ఐఏ
- జమ్మూ కశ్మీర్‌లోనే దాక్కొని ఉన్నట్లు ఎన్ఐఏ అనుమానం
- మరింత మంది ఉగ్రవాదులు దాక్కొని ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం
- పర్యటకులపై దాడి చేసిన వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా భద్రతాదళాల గుర్తించాయి

## ఒక పని తలపెడితే
# మధ్యలో వదిలిపెట్టను

- నాది.. ఉడుంపట్టు..
- గతంలో దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయి
- పేదల సంక్షేమం కోసం పీ4 అమలుచేస్తున్నా
- ఏపీ సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు
- 11 ఎంఎస్ఎంఈ పార్కులు వర్చువల్‌గా ప్రారంభం



'నాది ఉడుం పట్టు.. ఒకసారి తలపెడితే మధ్యలో వదిలిపెట్టను. దీనివల్ల గతంలో మంచి ఫలితాలు వచ్చాయి' అని ఏపీ సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నారంపేటలో 11 ఎంఎస్‌ఎంఈ పార్కులను ఇవాళ ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అభివృద్ధి సంపద సృష్టిస్తుంది.. ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఎన్నికల ముందు తాము హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల మందికి ఉపాధి హామీ కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. పేదల సంక్షేమం కోసం పీ4 అమలుచేస్తున్నట్లు వివరించారు. - మిగతా 2 లో

## నేడు రాష్ట్రంలో
# ప్రధాని మోడీ పర్యటన



- ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి
- మొత్తం రూ.57,962 కోట్ల పనులకు భారత ప్రధాని మోడీ శంకుస్థాపన
- వేదికపై ప్రధాని మోడీతో పాటు కేవలం 14 మంది మాత్రమే కూర్చునేందుకు అనుమతి

భారత ప్రధాని నరేంద్ర మోడీ మే 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రధాని తన పర్యటనలో భాగంగా రేపు రాజధానిలో రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో రాష్ట్ర హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల తో పాటు.. న్యాయమూర్తుల నివాస

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి




- నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం హాజరకానున్నారు
- సమావేశంలో రాహుల్ గాంధీ,సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరకానున్నారు
- కులగణనపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ

పోరు తెలంగాణ

## మొదటిపేజీ తరువాయి

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి



సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు సాయంత్రం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. దీనికి హాజరయ్యేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి ఉదయం ఢిల్లీకి పయనం కానున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ నాయకులతో పాటు, అన్ని రాష్ట్రాల ముఖ్య కాంగ్రెస్ నేతలు హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణనపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నట్టు సమాచారం.

# ఆర్టీసీ లో సమ్మె వద్దంటే వద్దు




గత పదేళ్లలో విధ్వంసం జరిగిందని,.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇక, కష్టమైనా, నిష్టూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది అని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు.

**కెసిఆర్ అప్పుల్లో ముంచి వెళ్లారు..**

తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ.1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు.సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తున్నామని, తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8.15 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఎలా మారిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా దివాలా తీస్తే, కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎలా సమకూరాయని ఆయన నిలదీశారు. నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు కూడా లేకుండా ధర్నా చౌక్‌ను మూసివేయడాన్ని ఆయన తప్పుపట్టారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందని వివరించారు. ప్రభుత్వానికి ప్రతినెలా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తుంటే, అందులో రూ.6 వేల కోట్లు గత ప్రభుత్వ అప్పుల కిస్తీలకు, మరో రూ.6 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని తెలిపారు. రాష్ట్ర కనీస అవసరాలు తీరాలంటే నెలకు రూ.22 వేల కోట్లు అవసరమని, ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిమాండ్లు రావడం సరికాదని అన్నారు.సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలు కూడా గత ప్రభుత్వమే మిగిల్చిందని, ఆర్థిక వనరులు లేకున్నా అడ్డగోలుగా అప్పులు తెచ్చారని ఆరోపించారు. యువతకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.తమ ప్రభుత్వం కూలిపోవాలని మాజీ సీఎం కేసీఆర్ రోజూ శాపనార్థాలు పెడుతున్నారని, అయితే పిల్లి శాపాలకు ఉట్టి తెగిపడదన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. కేసీఆర్‌ను 'కపట నాటక సూత్రధారి'గా అభివర్ణించిన సీఎం, ప్రజలు ఆయన మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని హెచ్చరించారు. ఏమైనా సమస్యలుంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందామని ఆయన పేర్కొన్నారు.

# రేపు ఏం జరగబోతుందో తెలియదు.. ఇరుదేశాలు యుద్ధానికి సిద్ధమవుతున్నాయి


**పహల్గామ్ ఉగ్రదాడిపై నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా స్పందన**

**భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిక**

**పాకిస్థాన్ తీరును, ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించిన ఫరూక్**

**కశ్మీర్‌లో భద్రతా, నిఘా వైఫల్యాలను ఎత్తిచూపిన వైనం**

**యుద్ధం నివారించాలంటే దోషులను పట్టుకోవాలని సూచన**




జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన దాయాది దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన వేళ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) అధ్యక్షుడు, సీనియర్ నేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం సంభవించే ప్రమాదం లేకపోలేదని ఆయన హెచ్చరించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు.మీడియాతో మాట్లాడిన ఫరూక్ అబ్దుల్లా, పహల్గామ్ దాడి అనంతరం నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. "రేపు ఏమి జరగబోతుందో ఎవరికీ తెలియదు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇరు దేశాలు యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది" అని అన్నారు. ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.అదే సమయంలో, కశ్మీర్‌లో భద్రతా లోపాలు ఉన్నాయనే విషయాన్ని కూడా ఫరూక్ అబ్దుల్లా ప్రస్తావించారు. "పహల్గామ్ దాడి జరగడానికి భద్రతా, నిఘా వైఫల్యాలు కూడా కారణమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని నివారించాలంటే, ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, దాని వెనుక ఉన్న శక్తులను వీలైనంత త్వరగా గుర్తించి, పట్టుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. యుద్ధ నివారణకు ప్రయత్నాలు జరగాలని ఆకాంక్షించారు.

# ఒక పని తలపెడితే మధ్యలో వదిలిపెట్టను

మొదటిపేజీ తరువాయి

**భవిష్యత్ ఏఐదే..**

భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేనని చంద్రబాబు చెప్పారు. ఏఐని ఉపయోగించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. రైతుల పరిశ్రమలకు అవసరమైన అనుమతులు ఇస్తామని తెలిపారు. 100 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్, 100 ఎకరాలకు పైగా ఉంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేయవచ్చన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 5,000 కోట్లతో ఎల్జీ సంస్థ 10వేల మందికి ఉపాధి కల్పిస్తుందన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

**90శాతం పింఛన్ల పంపిణీ**

ఏపీలో ఇవాళ మధ్యాహ్నం 2 గంటల వరకు 90.86 శాతం సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీలో మొదటి స్థానంలో విజయనగరం జిల్లా నిలిచింది. చివరి స్థానంలో 87 శాతంతో పల్నాడు జిల్లా ఉంది. ఇవాళ ఉదయం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో సీఎం చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేశారు. చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కోసం ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి



చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. మరో మహిళ అంకోజి సుమ తన కుమారుడికి ఉపాధి మార్గం చూపించాలని విన్నవించగా వ్యవసాయ శాఖ నుంచి డ్రోన్ అందించి శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం కాలనీ వాసుల నుంచి పలు అర్జీలను సీఎం స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. మరోవైపు ఏపీలోని పలు చోట్ల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పింఛన్లు అందజేశారు.

# నేడు రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటన

మొదటిపేజీ తరువాయి

సముదాయాలకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల గృహ సముదాయాలకు రైల్వే లకు సంబంధించిన.. రూ.8 వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారు. వీటితో పాటుగా.. నాగాయలంకలో రూ.1,500 కోట్లతో నిర్మించనున్న..మిసైల్ టెస్ట్ రేంజ్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు రక్షణ శాఖ అధికారులు పాల్గొంటారు.వీటితో పాటుగా విశాఖలో యూనిటీ మాల్‌కు శంకుస్థాపన, రూ.293 కోట్లతో గుంతకల్లు రైల్వే ప్రాజెక్ట్‌తో పాటుగా.. నేషనల్‌హైవే ప్రాజెక్ట్‌లకు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల పనులకు భారత ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లోని ఎన్డీయే ప్రభుత్వం లోని కీలక మంత్రులు, నేతలు పాల్గొంటారు. అయితే ప్రధాని మోడీ రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మీటింగ్ కోసం బీజేపీ నేతలు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. వేదికపై ప్రధాని మోడీతో పాటు కేవలం 14 మంది మాత్రమే కూర్చునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ప్రధాని పర్యటన కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు, పలు



ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఇంకా భారత్‌లోనే పహల్గాం ఉగ్రవాదులు!

మొదటిపేజీ తరువాయి



పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ఆచూకీ కోసం భద్రత బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. వీరి జాడ కోసం జల్లెడ పట్టి అణువణువు శోధిస్తున్నాయి. అయితే, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఇంకా దేశం విడిచి పారిపోలేదని జాతీయ పరిశోధన సంస్థ వెల్లడించింది. వీరంతా జమ్ము కశ్మీర్‌లోనే దాక్కొని ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దక్షిణ కశ్మీర్‌లోని అటవీ ప్రాంతాల్లో ముష్కరులు తలదాచు కుంటున్నట్లు తెలిపింది. పర్యాటకులపై దాడి చేసిన అనంతరం వీరంతా అటవీ ప్రాంతంలోకి వెళ్లి దాక్కున్నట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని అధికారులు చెప్పారు. ఆహారం, ఇతర అవసరమైన సామగ్రి ముష్కరుల వద్ద ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అంతేకాదు ఆ ప్రాంతాల్లో మరింత మంది ఉగ్రవాదులు దాక్కొని ఉన్నట్లు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని అధికారులు తెలిపారు.మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రసంస్థే 2024లో గాందర్‌బల్ జిల్లాలో సొరంగంలో దాడికి పాల్పడినట్లు నిఘా వర్గాలు నిర్ధరించాయి. లష్కరే తోయిబా ఉగ్రసంస్థ మద్దతున్న ఈ ఉగ్రవాద విభాగం ఈ రెండు దాడులు చేసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఆ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులే తాజాగా పహల్గాం దాడిలో పాల్గొన్నట్లు పేర్కొన్నాయి. పహల్గాం దాడిలో ప్రమేయం ఉన్న లష్కరే ఉగ్రవాది హాషీం ముసా అలియాస్ సులేమాన్ అప్పటి దాడిలో పాల్గొన్నట్లు నిఘా వర్గాలు నిర్ధరించాయి.గతేడాది గాందర్‌బల్ జిల్లా సోనామార్గ్‌లోని జెడ్ మోర్ సొరంగం ప్రాజెక్టు వద్ద ఉగ్రదాడి జరిగింది. ప్రైవేట్ నిర్మాణ సంస్థ నిర్వహిస్తున్న కార్మికుల శిబిరంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఆ దాడిలో ఓ వైద్యుడు సహా ఆరుగురు కార్మికులు మృతి చెందారు. నాటి దాడిలో పాల్గొన్న ఉగ్రవాది జునైద్ అహ్మద్ భట్‌ను గతేడాది డిసెంబర్‌లో భద్రత బలగాలు మట్టుబెట్టాయి. తర్వాత ఆ గ్రూపునకు చెందిన మరో ఇద్దరు ఉగ్రవాదులను కూడా హతమార్చినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. అయితే, పర్యటకులపై దాడి చేసిన వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించాయి భద్రతాదళాలు. వీరికి మూసా, యూనిస్, ఆసిఫ్ అనే కోడ్‌నేమ్‌లు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఈ ముగ్గురి ఉగ్రవాదుల ఊహాచిత్రాలను విడుదల చేశారు.

# ఉద్యోగం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

మొదటిపేజీ తరువాయి

సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఏపీలో అసంఘటిత కార్మికులు అధికంగా ఉన్నారని అందులోనూ వ్యవసాయం మీద అత్యధికంగా ఆధారపడ్డారన్నారు. ఇప్పుడే భవన నిర్మాణ కార్మికుల బాధలు చూశానని మిట్టమధ్యాహ్నం వేళ కాలే ఇనుప కమ్మిలతో పనిచేస్తున్నారని.. వారందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అని చెప్పుకొచ్చారు. టీడీపీ సింబల్‌లో పేదలకు గుర్తుగా ఇళ్లు, రైతులకు గుర్తుగా నాగలి, కార్మికులకు గుర్తుగా చక్రం ఉంటుందని.. ఆ చక్రం దేశంలోని ఏ పార్టీ సింబల్‌లో ఉండదన్నారు.

**వారిని కోటీశ్వరులను చేయాలనుకున్నాం**

గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితం చేశామని భవన నిర్మాణ కార్మికుల పనుల కోసం భవన అనుమతులు తేలికగా పొందే వీలు కల్పించామన్నారు. నారంపేట ఎంఎస్ఎంఈ పార్కులో నేరుగా పరిశ్రమ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. షెడ్లు, కరెంటు అందుబాటులో ఉంటాయని. కామన్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. 34వేల ఎకరాల్లో అమరావతిని నిర్మించి అక్కడి వారిని కోటీశ్వరులని చేయాలనుకున్నామన్నారు. 29 వేల మంది రైతులు భూములిచ్చారని.. ఎక్కడా రైతుకి అన్యాయం జరగకుండా చూసిన పార్టీ టీడీపీ అని వెల్లడించారు. కొందరికి అభివృద్ధి జరగకూడదని పుల్లలు పెడుతుంటారని మండిపడ్డారు.భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అని చెప్పుకొచ్చారు. వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతరం కేంద్రంగా అయిదు రీజనల్ హబ్‌లు పెడుతున్నామన్నారు. పరిశ్రమలను విద్యాసంస్థలను అనుసంధానం చేయబోతున్నామన్నారు. యువత అందరికీ మంచి ఆలోచనలు ఉన్నాయన్నారు. ఉద్యోగం పొందడం కాదని, ఉద్యోగాలిచ్చే స్థాయిలో ఉండాలని సూచించారు. ఐటీ వల్ల ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన తెలుగు బిడ్డలు ఉన్నారని ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

**ఆ బాధ్యత ఆనం దే**

పరిశ్రమలకు లోన్లు, అనుమతులు వంటివి సింగిల్ విండో ద్వారా త్వరగా ఇస్తామన్నారు. ప్లగ్ అండ్ ప్లే ఎంఎస్ఎంఈలో అన్ని సిద్ధంగా ఉంటాయన్నారు. యంత్రాలు తెచ్చుకుంటే చాలన్నారు. ఫ్లడెడ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలను సూచించారు.ఇక్కడ ఎంఎస్ఎంఈలో పరిశ్రమలు ఏర్పాటు చేయించే బాధ్యత ఆనం రామనారాయణరెడ్డిదే అని అన్నారు. రైతులను పారిశ్రామికవేత్తలని చేయాలని.. భూమి మీది అని.. మీరూ



నానో పార్కులు తీసుకుని పరిశ్రమలు పెట్టాలని కోరారు. ఆడబిడ్డలు బాగా చదువుకున్నారని మీరు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**ఇంకా పరిశ్రమలు వస్తాయ్**

ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా కూడా నా రాజధాని అమరావతి అని చెప్పుకోవాలన్నారు. దగదర్తిలో త్వరలోనే ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు, రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు, పరిశ్రమలు వస్తుంటే ఇంకేమి కావాలన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయని ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. శ్రీశైలం నీటిని నెల్లూరుకు ఇచ్చిన తరువాతే తమిళనాడుకు వెళ్లాలని ఎన్టీఆర్ పట్టుబట్టారన్నారు. అందుకే సోమశిలకి నీరొస్తుందన్నారు. కండలేరు కూడా ఆయనే నిర్మించారని తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతందన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు ఇస్తున్నామన్నారు. మొదట పించన్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దివ్యాంగులపై అత్యంత ప్రేమ చూపిన పార్టీ టీడీపీ, ఎన్డీఏ అని చెప్పుకొచ్చారు. ఒక ప్రాంతంలో వంద మంది ఉంటే, బాగా పేదరికంలో ఉన్నవారి బాధ్యతను ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఇరవై మంది అన్నీ చూసుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# కులగణనలో తెలంగాణ మోడల్ తీసుకోవాలి

కమిటీ ఏర్పాటు చేయాలి. కమిటీలో కేంద్ర మంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి."రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చేశాం : తెలంగాణలో చేపట్టిన 8 పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగ పడుతుందన్నారు. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుసార్లు సమీక్ష చేసినట్లు వివరించారు. కులగణన విషయంలో అనేక సూచనలు, సలహాలు వచ్చాయన్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ ఇచ్చామన్న ఆయన, ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టామని గుర్తు చేశారు."జనగణనలో కులగణన చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. రాహుల్ హామీ మేరకు రాష్ట్ర ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. ప్రజాసంఘాల ప్రతినిధులను సంప్రదించి ప్రశ్నపత్రం తయారు



చేశాం. రాష్ట్రంలోని బలహీనవర్గాల తరపున రాహుల్‌కు కృతజ్ఞతలు చెబుతున్నాం. కులగణనకు ఉత్తమ్, భట్టి, సీతక్క, పొన్నం, శ్రీధర్‌బాబుతో కమిటీ వేశాం. కులగణన, బీసీలకు 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇవ్వాలని కోరాం. ఈ అంశాలపై అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేశాం. ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారో తేదీలు నిర్ణయించాలి. కులగణన చేసేముందు వచ్చే సవాళ్లపై అన్ని రాష్ట్రాలతో మాట్లాడాలి. పార్టీలు, ప్రజాసంఘాలతో నిపుణుల కమిటీ విస్తృతంగా చర్చించాలి. కులగణనపై విధివిధానాలు పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి."ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణనలో అన్ని పార్టీలనూ భాగస్వాములు చేశామన్నారు. తెలంగాణ మోడల్ దేశానికి రోల్ మోడల్ అని రాహుల్ చెప్పారు. కులగణన విషయంలో తమ అనుభవాన్ని కేంద్రంతో పంచుకుంటామని తెలిపారు. నివేదిక తయారు చేశాక పేదలకు లబ్ధి జరగాలని ఆశించారు. ఆలస్యమైనా కేంద్రం మంచి నిర్ణయం తీసుకుందన్న ఆయన, దాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. బలహీనవర్గాలకు అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు. కులగణన విషయంలో కేంద్రంపై విమర్శలు చేయడం తనకు ఇష్టం లేదన్నారు.

పోరు తెలంగాణ
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily



# భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం-2025 అందుకున్న డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ

పోరు తెలంగాణ దినపత్రిక, అంబర్ పేట ప్రతినిధి, తండు శివుడు గౌడ్, మే 1.

పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో భారతీయ భాషా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం–2025 కార్యక్రమంలో తెలుగు భాష నుండి డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. గురువారం (మే 1, 2025) జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ లోహియా గారు అవార్డును బహూకరించారు.భారతీయ భాషలు, సాహిత్యంలో కృషి చేసిన యువ పరిశోధకులు, రచయితలను సత్కరించే ఈ కార్యక్రమంలో డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ గారి సేవలను కొనియాడారు. ప్రొఫెసర్ అనురాధ లోహియా మాట్లాడుతూ, “ఈ యువ అవార్డు గ్రహీతలు భావి సమాజ చైతన్యానికి మార్గదర్శకులు. వీరి సాహిత్య కృషి భారతీయ భాషల సంరక్షణ, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తుంది,” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో భారతీయ భాషా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కుసుమ్ ఖేమాని, డైరెక్టర్ శ్రీ శంభునాథ్, ఉపాధ్యక్షులు ప్రదీప్ చోప్రా, సుశీల్ కాంతి తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (పార్ట్‌టైమ్)గా సేవలందిస్తున్నారు.



కవిగా, రచయితగా గుర్తింపు పొందిన వీరు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి దళిత ఆత్మకథలపై డాక్టరేట్, ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి ‘ఆది ఆంధ్రుడు’ కావ్యంపై ఎం.ఫిల్ పూర్తిచేశారు. ‘నానీల సుగంధం’ పేరుతో కవితా సంపుటిని ప్రచురించిన ఆయన, యుజిసి కేర్ లిస్టెడ్ పరిశోధన పత్రికలతో పాటు దిన, మాస పత్రికల్లో అనేక వ్యాసాలు, కవితలు రాశారు.తెలుగు భాష, సాహిత్యంలో డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ చేస్తున్న కృషి యువతకు స్ఫూర్తిదాయకమని, ఈ అవార్డు వారి పరిశోధన, సాహిత్య సేవలకు గుర్తింపుగా నిలుస్తుందని భారతీయ భాషా పరిషత్ పేర్కొంది.

# నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన.. న్యాయమూర్తి హేమలత

-న్యాయమూర్తి ఎం. హేమలతను స్వాగతం పలికి ఘనంగా సన్మానించిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది, న్యాయవాదులు



మెదక్ జిల్లా పోరుతెలంగాణ న్యూస్ మే 01 నర్సాపూర్ తాలూకా ప్రతినిధి: బ్యాగరి మహేందర్.

మెదక్ జిల్లా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కరీంనగర్ నుండి బదిలీపై విచ్చేసి నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన హేమలతను నర్సాపూర్ కోర్ట్ సిబ్బంది, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్,న్యాయవాదలు, పోలీస్ కోర్ట్ కానిస్టేబుల్స్ ఘనంగా స్వాగతం పలికి బొకేస్ తో శాలువాస్తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయస్థానంలో సివిల్ క్రిమినల్ కేసులను కోర్టు ద్వారా పరిష్కారం చేయుటకు న్యాయవాదులు కోర్టు సిబ్బంది సంపూర్ణ సహకారాన్ని అందించాలి అన్నారు, అనంతరం జూనియర్ సివిల్ జడ్జి గా బాధ్యతలను న్యాయమూర్తి హేమలత స్వీకరించి కోర్టు బెంచ్ ప్రారంభించి నడిపిస్తూ పలు కేసులను పరిష్కా చేస్తూ పలు కేసులలో న్యాయవాదుల వాదోపవాదాలు విని కోర్ట్ ఆర్డర్స్ ను వాయిదాలను ఇస్తూ బెంచ్ కొనసాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాఘవేందర్, ఏజీపీ పి.సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్,డి. శ్రీధర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏ.అంజిరెడ్డి, ఎం.డి. ఇక్బాల్ అలీ జాఫర్, ఎం. శంకర్ రెడ్డి, బి. స్వరూప రాణి, కే. ప్రకాష్, ఆర్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, ఆనంద్ కుమార్, ప్రభు, మానయ్య, రాజు నాయక్, నాగరాజు, సాయి, ఎం.డి ఆరిఫ్, రవి నాయక్, బేగ్, కోర్టు సూపర్డెంట్ ఎం.డి జలీల్ హైమద్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వేల్పూర్ : ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



పోరు తెలంగాణ. (చాట్ల జితేంద్ర, వేల్పూర్) :

వేల్పూర్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం ఏపీఎం, మురళి సిసి సదన్, ఈవో సాయిరాం, ఏఈఓ ఏం సి డైరెక్టర్, గ్రామ మహిళా సంఘా సభ్యులు ఓసీమా, అనురాధ,వనిత,వివో అధ్యక్షులు ప్రవళిక మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ వీడిసి అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

# చికాగో లో చిందిన ఎర్రని రక్తం లో ముంచి ఎత్తిన జెండా ఎర్ర జెండా.

-అమరుల ఆశయ సాధనకై పోరాడండి.



పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-

139వ మే డే కార్యక్రమాలు పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు కంపెనీ కారా?నాలు ఐకెపి మార్కెట్ మున్సిపల్ హాస్పిటల్ గోదాం రైస్ మిల్స్. వివిధ సెంటర్లో, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేసి మేడే స్ఫూర్తిగా చికాగో అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ 1886 చికాగోలు పని గంటలు తగ్గింపుకై జరిగిన వీరోచిత పోరాటంలో అసులు బాసిన అమరవీరుల రక్తంలో తడిసిన ఎర్రజెండా మే డే స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. కొట్లడిసాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలు నేటి పాలకవర్గాలు కాల రాచి వేస్తున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మిక వర్గం పై ఉందని. మే 20న జరుపుతుల పెట్టిన సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వైవి రావు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ జూపాక రామచందర్ బిఎస్ఎన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డపాక లక్ష్మణ్. క దారి తిరుపతి కడారి నరేష్ పోశం, రాజమల్లు వెంకటేష్ బొజ్జ రవి శంకర్ గోస్కుల సదయ్య, తాండ్ర మోహన్, జెట్టి సంపత్ కుందేల శ్రీను, రవీందర్ చారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నాయకులకు పాలాభిషేకం.

మణుగూరు మే 1 పోరు తెలంగాణ న్యూస్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా నాయకుల ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే పాయం ఆదేశాల మేరకు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ గారి అధ్యక్షతన నిర్వహిస్తున్న కుల గనన జన గనన ఆమోదించిన సందర్భంగా అగ్ర నేతలకు పాలాభిషేకం చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఏఐసీసీ అగ్రనేత గా!! శ్రీ!! రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ!!ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ!! బట్టి విక్రమార్క టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికీ పాలాభిషేకం చేశారు పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయంలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి కుల గణనను చేపట్టాలని ఎఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ డిమాండ్ చేయడం, అలాగే కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో కుల గణన హామీ ఇవ్వడం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టనున్నట్లు ప్రకటించడాన్ని స్వాగతిస్తూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్ విధానం ద్వారా నిమ్న వర్గాల ప్రజలు జీవితంలో అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు,కుల గణన ద్వారా ప్రతి వర్గానికి సంబంధించిన జనాభా వివరాలు వెలుగులోకి వచ్చి, ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడి ఉన్న వారికి సరైన ప్రాతినిధ్యం లభించనుందని వివరించారు.కాంగ్రెస్ పార్టీ సంకల్పంగా తీసుకున్న కుల గణన అంశం సామాజిక న్యాయం సాధనకు ముఖ్యమైన పాదస్థంభంగా నిలుస్తుందని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు శివ సైదులు యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అన్ని దానాల కన్నా గొప్పది అన్నదానం. యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్.



పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-

గురువారం రోజు సుల్తానాబాద్ లోని వికాసం వికలాంగుల పునరావాస కేంద్రంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన శ్రీ సాయి కన్స్ట్రక్షన్స్ అపార్ట్మెంట్ అయినా కందుకూరి పద్మ ప్రకాష్ రావు పెద్దన్న, చిన్న కుమారుడు కందుకూరి సాయి అఖిల్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రం లోని పిల్లలకు చికెన్ బిర్యానీ అలాగే అరటి పండ్లు వాటర్ మిలన్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మేము గత 8. సంవత్సరాల నుండి నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నాము అందులో భాగంగా కందునూరి పద్మ -ప్రకాష్ రావు దంపతులు వారి ఇంట్లో ఏ కార్యక్రమం అయినా వారు మేము చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి మరియు సేవా కార్యక్రమాలకు వారి వంతు సాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారని వారికి ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలలో సుఖసంతోషాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ఫౌండేషన్ సభ్యుడు రమేష్ సెంటర్ సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్ సరస్వతి సిబ్బంది పాల్గొనడం జరిగింది దీనికి పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు.

# అధికార లాంఛనాలతో సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ రామళ్ల సాగర్ అంత్యక్రియలు.




పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి.

మంచిర్యాల జిల్లా, భీమారం మండల కేంద్రంలో గుండెపోటుతో చనిపోయిన ట్రైనీ సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ రామళ్ల సాగర్ అంత్యక్రియలు మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ అధికార లాంచనాలతో నిర్వహించారు. మంచిర్యాల జిల్లాకేంద్రంలో బుధవారం అకస్మాత్తుగా మరణించిన రామళ్ల సాగర్ అంత్యక్రియలను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారులు జాతీయ జెండాను కప్పి, పూలమాలలు వేసి 3రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి నివాళులర్పించారు. అనంతరం సీఆర్పీఎఫ్ అధికారులు జాతీయ జెండాను తల్లిదండ్రులకు అప్పగించారు.

# ఆపదలో ఉన్న వారికి సహాయం చేసిన రామగిరి మల్లేష్.

పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి.



మంచిర్యాల్ హాస్పిటల్ లో సుద్దాల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కొలకానీ శ్రీనివాస్ అనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రిలో వున్నా సందర్భంలో విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామగిరి మల్లేష్ వారి ఆరోగ్యం ఎలా ఉంది అని వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం 5000/-రూపాయలు సహాయం అందజేశారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరాడు.

# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యతబలపడుతుంది.

పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-

భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్, శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు ఈరోజు పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తాలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగినది.బిజెపి నాయకులు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టుప్రకటించింది. కులగణనకు కాంగ్రెస్,వామపక్షాలుతొలినుంచీ వ్యతిరేకం.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి.ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుంది.కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం .బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది.ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉంది .అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారు అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి.. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎసఈసీసీ)-2011ను నిర్వహించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయన ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగం బద్దంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది” అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు,తంగేడ రాజేశ్వర్ రావు,పోల్సాని సంపత్ రావు,వేకలశ్రీనివాస్,కావేటి రాజగోపాల్,,ఈర్ల శంకర్ ,వొల్లే తిరుపతి,రాజాం మహంత కృష్ణ, పూరేళ్ల రాజేశం,ఉప్పుకిరన్, ఎర్రోళ్ల శ్రీకాంత్,బొడ్డుపల్లి కుమార్,జాపతి శ్రీనివాస్,గాదాసి సతీష్,ఉమేష్,వేణు,బొడ్డుపల్లి సంపత్,పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి కుమార్,బొడ్డుపల్లి అంజి,పొగుల రాజు,కుక్క అంజి,శివ సాయి, శివయ్య,జె.సంపత్, అజయ్ నాయక్,మహేష్, వంశీ,సురేష్,సతీష్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం కి ఘన స్వాగతం పలికిన హాస్పటల్ సిబ్బంది



మణుగూరు మే 1 పోరు తెలంగాణ న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వంద పడకల హాస్పిటల్లో మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు స్థానిక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్మికులకు అందజేసిన ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ హాస్పటల్లో సెమీ ఆటోమేటిక్ యనలేజర్ బయో కెమికల్ మిషన్ మరియు నూతన ఫ్రిడ్జ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఈరోజు మేడే సందర్భంగా శానిటైజ్ కార్మికులకు బహుమతులు అందజేయడం చాలా సంతోషకరమని వంద పడకల హాస్పిటల్ ను సొంత ఇల్లుల ప్రతిరోజు సుప్రపరుస్తూ పేషెంట్లను సొంత కుటుంబ సభ్యుల పలకరిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారని కరోనా కష్టకాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేమని తెలిపారు హాస్పిటల్లో వైద్యులు పేషంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని వైద్యుల కోరిక మేరకు హాస్పటల్లో డాక్టర్లను పెంచుకున్నామని ప్రతిరోజు ఒపీ సంఖ్య క్రమంగా పెరుగుతుందని కొత్తగా మన హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ ను నియామకము జరిగిందని ఈ నెలలో 50 మందికి పైగా గర్భిణీ స్త్రీలకు డెలివరీ చేసారు అని ఇదే విధంగా మెరుగైన వైద్యం ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షుడు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వైద్యులు,నర్సులు, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే జెండాల ఆవిష్కరణ



పోరు తెలంగాణ (ప్రతినిధి- చాట్ల జితేంద్ర, వేల్పూర్) :

139 వే డే సందర్భంగా వేల్పూర్ మండలంలోని పడగల్,అంక్సాపూర్, పోచంపల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో గురువారం జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు నరాఠీ లక్ష్మణ్, వెంకవ్వ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని, 2016 అక్టోబర్ 26 తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు స్వచ్ఛభారత్ లో ముందు వరుసలో ఉన్న విషయాన్ని గమనంలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బండి పోషన్న, అనంత్ ,ఎన్ గంగాధర్, నరసయ్య, బాబురావు, భాగ్య, బాబురావు, రాజన్న, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి.

-ఎస్ ఎస్ సి స్కూల్ టాపర్లకు సన్మానం.

పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి.( మంత్రి గజానంద్).




మంచిర్యాల జిల్లా, జైపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ టాపర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు .2024- 25 విద్యా సంవత్సరం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో జైపూర్ జడ్పీ హైస్కూల్లో చదువుతున్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం జైపూర్ విద్యార్థినిలు వరుసగా స్కూల్ మొదటి మరియు రెండవ టాపర్లుగా స్థానాలు కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వం బీసీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసినటువంటి సన్మాన కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుధాలక్ష్మి, విద్యార్థినిల తల్లిదండ్రులు మరియు తదితర స్థానిక నాయకులు విద్యార్థినిలను అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు.



పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి. ( మంత్రి గజానంద్ ).

మంచిర్యాల జిల్లా, భీమారం మండల కేంద్రంలో బుధవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడినది. మండల కేంద్రంలోని దాంపూర్, బూరుగుపల్లి, రెడ్డిపల్లి, వెల్లపల్లి , గ్రామాలలో దెబ్బతిన్న వరి పంట, మరియు మామిడి తోటలను హార్టికల్చర్ ఆఫీసర్, కళ్యాణి, మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ సుధాకర్ పరిశీలించారు.

## కార్మికుల ఐక్యతకు స్ఫూర్తి మేడే.

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే సంబరాలు.



పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి. ( మంత్రి గజానంద్ ).

మంచిర్యాల జిల్లా,భీమారం మండలం, ఆరేపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకురాలు భోగె నాగజ్యోతి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమాలు చేసి కార్మిక హక్కులు కాపాడుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 44 చట్టాలను నాలుగు కోడ్ గా చేసి కార్మికుల హక్కులు కాల రాస్తున్నారని పని గంటలు పెంచి, కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి కోసమే బిజెపి ప్రభుత్వం పాటుపడుతుందని , కార్మిక శక్తి ఐక్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని. కార్మిక హక్కులను కాపాడుకునేందుకు మే డే స్ఫూర్తితో కొత్త శకం పోరాటాలకు నాంది పలకాలని,పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరెల్లి అనిత, షణ్ముఖ, రశ్వంత్, గొల్లపల్లి మల్లు, బొంతల చోటు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ జీవులు లేనిదే మానవ మనగడలేదు

-ఓదెల తాజా మాజీ జెడ్పిటిసి గంటరాముల యాదవ్

పోరు తెలంగాణ ఓదెల రవీంద్ర చారి



పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం లో టిఆర్ఎస్ నేత తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమ శక్తిని నమ్ముకొని దేశ రాష్ట్ర గ్రామ అభివృద్ధిలో ప్రధాన భూమికలుగా ఉన్నటువంటి కార్మిక లోకానికి మే డే శుభాకాంక్షలు ఏ పని జరగాలన్న దేశం ,రాష్ట్రం, గ్రామం సమైక్యంగా ఉండాలన్న అందరూ కష్టపడి జీవించాలన్న ఒకే ఒక వ్యక్తి కార్మిక సోదరులు వారు లేనిదే ఏ వ్యవస్థ నడవదు మళ్లీ వచ్చే మేడే రోజున కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాలన్నీ కార్మిక లోక పక్షపాతిగా వ్యవహరించాలని ఒక ప్రకటనలో కోరినారు

# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, లివింగ్ వేతనాల సాధనకై పోరాడుదాం

-టి యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల.రమేష్.

కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ,మే 01 (పోరు తెలంగాణ):



పాల్వంచలో స్థానిక టీ యూ సీ ఐ కార్యాలయం వద్ద, అలాగే జి సి సి గోడౌన్ వద్ద గురువారం నాడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా 139వ మే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన టీ యూ సీ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, టీ యూ సీ ఐ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేల్పుల రమేష్ జండాలను ఎగురవేయడం జరిగింది, అనంతరం కార్మికులను ఉద్దేశించి టీ యూ సీ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ.. 139 సంవత్సరాలకు పూర్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసి, వెట్టి చాకిరీ చేపిస్తున్న సమయంలో కడుపు మండిన కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం సమ్మె చేస్తే, సమ్మె చేస్తున్న కార్మిక వర్గంపై ఆనాటి ప్రభుత్వం కాల్పులు జరిపి 8 మంది కార్మికులను చంపిందన్నారు. చికాగో అమరవీరుల అమరత్వం తో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఆగ్రహ జ్వాలలతో 8 గంటల పని దినం కై నినదించి పోరాడారన్నారు. కార్మిక వర్గ పోరాటాలకు భయపడిన ప్రభుత్వాలు, యాజమాన్యాలు కార్మికులకు ఎనిమిది గంటల పని దినం, కొన్ని హక్కులు, సౌకర్యాలు అనివార్యంగా కల్పించడం జరిగింది అన్నారు. ఆనాటి కార్మిక వర్గం రక్త తర్పణంతో హక్కులు, సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను, సౌకర్యాలను కాలరాయడానికి పూనుకుందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 8 గంటల పనిదినం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు తదితర హక్కులను కాలరాయడానికి పూనుకుందన్నారు. మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, లివింగ్ వేతనాలు సాధనకై పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్,టి యూ సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కుంజా భాస్కర్, వర్మ శివ,నాగేంద్ర,శ్రీను,చంద్రశేఖర్ శ్రీహరి, వెంకటేష్ శివ,సుధాకర్ మరియు వివిధ విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకోవాలి.

-సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ లు

-బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.

పోరు తెలంగాణ నర్సాపూర్ తాలూకా ప్రతినిధి బ్యాగరి మహేందర్



మేడే స్పూర్తితో కార్మిక తమ చట్టాలను, హక్కులను కాపాడుకోవాలని, అందుకు అందరూ కార్మికులు ఐక్యంగా పోరాటం నడపాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణం, వివిధ గ్రామాలలో ఘనంగా జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు పండుగగా జరుపుకోవాలన్నారు. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే – మార్కెట్లో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రపంచ కార్మికులందరికీ కోసం కార్మిక హక్కుల రక్షణకై తమ ప్రాణాలను ప్రాణప్రాయంగా అర్పించారన్నారు. ఇది మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమన్నారు. దీంతో పాలకవర్గం దిగివచ్చి 1890 మేము ఒకటవ తేదీన కార్మిక సంస్థ (ఏ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరపాలని పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఈ ఊష కోతలు తడిసినటువంటి జెండానే ఎర్రజెండాగా ఆవిర్భావించిందన్నారు. తర్వాత క్రమంలో పరిశ్రమలు పనిచేసే కార్మికుని గుర్తు సుత్తి పొలంలో పనిచేసే రైతు గుర్తు కొడవలిగా ఈ జెండాలో ఆవిర్భావించాయన్నారు. ఇవాళ్టి కార్మికుల దుస్థితిని పాలకవర్గాల నియంతల పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి పోరాట పరిస్థితులు పునరుత్తమవుతాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని మోడీ సర్కార్ ఎన్డీఏ గా అధికారంలోకి వచ్చి 4 లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను, చట్టాలను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే హక్కును, యూనియన్ పెట్టుకునే హక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరిస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో సాధించుకున్న కార్మిక వర్గం సమిష్టి హక్కులను అన్నింటిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు ఆర్థిక వ్యవస్థను అప్పగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాతంత్ర మౌలిక విలువలను మట్టుపెట్టచూస్తుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి, తమ పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజల మధ్య, కార్మికుల మధ్య చీలికలు సృష్టిస్తూ కార్మికులు తమ సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాల్లో ఉందని గుర్తించకుండా, వారిలో పోరాట చైతన్యాన్ని మొద్దు పరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రత్యామ్నాయ భావజాలంతో కార్మిక వర్గం సంఘటితం కావడం హిందుత్వ శక్తులకు గిట్టడం లేదని వాపోయారు. మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం కార్మిక చట్టాలు హక్కులను రక్షించుకోవాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక వ్యతిరేక కార్పొరేట్, మతోన్మాద బిజెపి పార్టీని సంఘటితంగా కార్మిక వర్గం ఓడించాలన్నారు. పెట్టుబడిదారి వర్గాలను, పాలకవర్గాలను కూల్చడానికి, కార్మికులు వారి హక్కులను, చట్టాలను కాపాడుకోవడానికి, కార్మిక వర్గ ఐక్యతను చాటడానికి అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు ఈ మేడే రోజున జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. కార్మిక వర్గ 4 లేబర్ కోడ్ ల రద్దుకై, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకై కార్మికులు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, పుష్ప, రాములు, రిజ్వానా, ఆంజనేయులు గౌడ్, భీమేష్, శూఖుర్, శ్రీనివాస్, సురేష్, నాఘభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మేడే శుభాకాంక్షలు తెలంగాణ శ్రీనివాస్ నాయక్

పోరు తెలంగాణ నెక్కొండ మే01




ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా కర్షక కార్మిక శ్రామిక వర్గాల కోసం మేడే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, మే డే జరుపుకోవడం అవసరమా? అని కొంతమంది నాయకులు అనడం చూస్తే బాధగా ఉందంటూ సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.. ఈరోజు కమ్యూనిస్టు భావజాలంతో నిత్యం పేదల పక్షాన పోరాటం చేసిన శ్రీ బూరుగుపల్లి లక్ష్మయ్య గారి స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పిస్తూ... లక్ష్మయ్య గారి పోరాట నేపథ్యం చూస్తే బూర్జువ పార్టీలకు దూరంగా ఉంటూ కేవలం పేద ప్రజల కోసం నిస్వార్థంతో నిరంతరం పోరాటం చేయడం చూస్తే ధర్మమే లక్ష్మయ్య గారికి రుణపడి ఉంటుందని , పేద వర్గాల ఆశీర్వాదమే శ్రీరామ రక్ష అంటూ నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి ఉంటూ ఎవరి దగ్గర అర్జులు చాచకుండా నిత్యం ప్రజల కోసం పరమపదించడం వెలకట్టలేనిది వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తిరస్తు అంటూ కొన్ని ఆడారు నేడు అనేక సంఘాలు పేదవాడి కార్మికుల పక్షాన పోరాటం చేస్తే ఆ పోరాటాలు విజయం దిశగా వెళుతుంటే కొంతమంది రాజకీయ నాయకులు ఉదార భావం, సిద్ధాంతాలు ఇష్టపడి తోచిన కొంత సహాయం చేయడం సంతోష కరమైనప్పటికీ , మరి కొంతమంది రాజకీయ నాయకులు కార్మికులను చందాలు విరాళాలు తీసు కుంటూ బానిసత్వం చేస్తున్నారని అనడంతో గుండె తరించకపోతుందని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తూ కార్మిక సంఘాలు ఏకమై ఒకే ఎజెండాతో పని చేయాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ సూచించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఈదురు వెంకన్న, శాస్త్రి, శ్రావణ్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

Published, Editor, Owned by : KONDA PRAVEEN KUMAR, Printed at Vasu Offset Printers, Gangareddy Road, Town & Mdl, District Mancherial 504208 (T.S.) Published at H.No. 5-126, Beet Bazar, Laxettipet Town & mdl, District : Mancherial 504215 (T.S.). Editor : Konda Praveen

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక



## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ.




**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ,మే 01 (పోరు తెలంగాణ):** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) ఆధ్వర్యంలో గురువారం కేటీపీఎస్ ప్లాంట్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు పాల్గొని చికాగో అమరవీరులకి నివాళులు అర్పించారు. తరువాత మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. చికాగో అమరవీరులు ప్రాణాలు సైతం అడ్డంపెట్టి కార్మికులకి 8 గంటల పని విధానాన్ని అమలయ్యేలా మన కార్మిక లోకానికి అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2020 సంవత్సరం లో పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం అప్పటివరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ శ్రీనివాసాచారి, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎం శివరాం, ఎస్ నాగభూషణం, తోలేం కోటేశ్వరరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 7వ దశ 15 35 ప్రాంతీయ కార్యదర్శి దన్నయ్య అధ్యక్షతన మేడే వేడుకలు.



**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ,మే 01 (పోరు తెలంగాణ): పాల్వంచ మండలం** పాండురంగపురం గల దుర్గా గుడి ముందు కేటీపీఎస్ ఏడవ దశ 15 35 ప్రాంతీయ కార్యదర్శి దన్నయ్య అధ్యక్షతన గురువారం కార్మిక మేడే దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు వజీర్ పాల్గొని మేడే జెండా ఎగరవేసినారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కార్మికులు ట్రాన్స్ఫర్ ల గురించి భయాందోళనకు గురి కావద్దని అలాగే ఐడి నెంబర్ గలిగిన కార్మికుల కోసం ఎల్లవేళల పోరాటం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కోశాధికారి పుట్ట నాగేశ్వరరావు ఎం శ్రీధర్ అక్కినపల్లి వెంకటేశ్వర్లు అల్లాడి పుల్లారావు డి నాగేశ్వరావు బాలాజీనాయక్ టి రమేష్ ఎం నర్సిరెడ్డి తదితర కార్మికులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

-దాసరి శంకర్ టీఎస్ యుటిఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు.



**నిర్మల్ / మే 1 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి.** టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం జరుపుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. రోజురోజుకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ కార్మిక సమస్యలు జటిలమవుతున్నాయి తప్ప పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ గురుకులాలకు కన్వీనర్ అనిల్ కుమార్ , టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పుట్ట రవి కిరణ్ కుమార్ , అంబటి నారాయణ , ఏ లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ వీరేష్,వినోద్ కుమార్,జాదవ్ బలిరాం పాల్గొన్నారు.

## కార్మిక జేజేలు శ్రమజీవికి


నేతి జయలక్ష్మి

**కుత్బుల్లాపూర్ పోరు తెలంగాణ దినపత్రిక, మే 01.**

కార్మికుడా... ఓ దీక్షాపరుడా
కరాలనే ఆయుధాలుగా మలచి ...
తనువునే వారధిగా చేసి ...
సమాజ హితవు కోరే కార్మికుడా ఓ కార్మికుడా ...
అందుకో నా ఈ కార్మిక జోతలు..
భగభగ మండే మండుటెండలో ఐనా
కణ కణ మండే నిప్పు రవ్వలో ఐనా
తుషార బిందువులే కదలాడే నీ నయనాలలో ..
సమాజ శ్రేయమే నీ హితవుగా
ఎండైనా వానైనా మండే నిప్పై నా పారే ఏరైనా, ముంచే వరదైనా
లెక్క చేయని నీ శ్రమ
లోక విదితం...సాంఘిక శ్రేయం...
సమాజ హితమే నీ లక్ష్యంగా
సాగుతున్న ఓ కార్మికుడా
ఇదే ఇదే నీకు కార్మిక దిన శుభాకాంక్షలు ...
సదా నీ హితమే కోరుతున్నా అందుకో నా ఈ శుభాభినందనలు
ఇదే ఇదే నీకు నా జయ జయ ధ్వానాలు...

నేతి జయలక్ష్మి
యం. ఏ. (తెలుగు)
7981974665

## 139వ మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు జెండా ఆవిష్కరణ



**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ,మే 01 (పోరు తెలంగాణ):** కార్మికుల 8 గంటల పని విధానం కోసం హక్కుల కోసం వారి త్యాగాలు వెలుగులో పోరాటాలు నిర్వహించాలని నాలుగు లేబర్ కోడ్లని వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులని రక్షించుకోవాలని కోరుతూ పాల్వంచలో గురువారం 139వ మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం నటరాజ్ సెంటర్ లోని భవన నిర్మాణ అడ్డ మీద ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్నం శ్రీను జండా ఆవిష్కరణ చేయగా బస్టాండ్ సెంటర్లో,ఐఎఫ్టియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ సలహాదారుడు ఎస్ ఉపేందర్ రావు జెండా ఆవిష్కరణ చేయగా కలెక్టర్ కార్యాలయం వద్ద ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మారుతిరావు జెండా ఆవిష్కరణ చేయగా అంబేద్కర్ సెంటర్లో భవన నిర్మాణ సంఘ%శీ% నాయకులు కె నరసింహారావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ రావు లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల పట్టణ జిల్లా నాయకులు మారుతి రావు నరసింహారావు భాస్కర్ మల్లేష్ రాజేష్ లాజర్ శ్రీనివాస్ రమేష్ రామస్వామి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో ఘనంగా మే డే వేడుకలు

- శ్రమ జీవులను గుర్తిద్దాం - కార్మిక హక్కుల కోసం పోరాడుదాం
-కోడెం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుందని ప్రతి కార్మిక వాడల్లోనూ ఎంతో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. కార్మికులంతా వేడుకలు ఓదెలు మండల కేంద్రంలో అనంతరం కనగర్తి, మడక, కొలనుర్, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఎర్రజెండా ఆవిష్కరించిన సిపిఐ యువ నేత జిల్లా కార్యవర్గ సభ్యులు ఓదెల మండల కార్యదర్శి కోడెం స్వామి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుంది. ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలా మంది కార్మికుల చేత చేయించుకోవాల్సిన పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు. నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, పెయింటర్,సెంట్రింగ్, ఫాల్ సీలింగ్, , టైల్స్ ఫిట్టింగ్ చేసేవారి పాత్ర కీలకం . అన్ని రంగాల కార్మికులను గౌరవిద్దాం అన్నారు ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు ఏ ల్పుగొండ లింగయ్య, రామడుగు వెంకటేష్, పసేడ్ల సదానందం, సూత్రాల స్వామి, అప్పని వీరస్వామి, ముంజల మధు, గరిగంటి శంకరయ్య, పెండెం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లక్ష్మయ్య కు ఘన నివాళి

-కమ్యూనిస్టు కుటుంబాలకు అరుదైన గౌరవం
-క్ష్మయ్య స్మారక స్తూపం ఎదుట అరుణ పతాకావిష్కరణ




**పోరు తెలంగాణ నెక్కొండ మే 1:** పీడిత తాడిత శ్రామిక వర్గాల కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మరవలేనివని, ఎందరో నాయకులు భౌతికంగా దూరమైన వారిని స్మరిస్తూ వారి కుటుంబాలకు ఇప్పటికీ సమాజంలో అరుదైన గౌరవం లభిస్తున్నదని సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఏఐటిఈసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఎంసీపీఐ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, తెలంగాణ గిరిజన రత్న వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక జిపిఎస్ పాఠశాల ఎదురుగా కమ్యూనిస్టు దివంగత నేత కామ్రేడ్ బూరుగుపల్లి లక్ష్మయ్య స్మారకస్తూపం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేసి దివంగత కమ్యూనిస్టు నేత లక్ష్మయ్యకు ఘన నివాళులు అర్పించారు. నెక్కొండ మండలంలో అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అనుబంధ ట్రేడ్ యూనియన్ల నాయకులు లక్ష్మయ్య సేవలను స్మరించి ఎందుకు ఒకే వేదికను పంచుకోవడం అద్భుతమైన ఘట్టమన్నారు. విభిన్న సిద్ధాంతాలు ఉన్నప్పటికీ పీడిత వర్గాల పక్షాన తుది శ్వాస విడిచే వరకు పోరాడిన లక్ష్మయ్య సేవలను స్మరించేందుకు ఒక వేదిక పైకి రావడం తమకు ఆనందంగా ఉందన్నారు. మూడు దశాబ్దాలు గడిచినప్పటికీ శ్రామిక వర్గాల గుండెల్లో బూరుగుపల్లి లక్ష్మయ్య చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు మండల అధ్యక్షులు భూక్య నరేశ్ ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, నాయకులు మదార్ కృష్ణ ,భస్క శ్రీను, మోహన్ బిర్రు రమేష్, దేవేందర్, హైమ, సూరమ్మ, ఉపేంద్ర, సబిత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, గుమస్తా సంఘం నాయకులు, భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మార్త మధుసూదన్, లక్ష్మణ్ ,రాజు, సొసైటీ మ్యాజిక్ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, ఎంసీపీఐ మండల నాయకులు జల్లి బుచ్చయ్య, గాజుల వెంకటయ్య ,సొల్లేటి రామబ్రహ్మం, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్ నాయక్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం ఆర్ సి,మే 01 (పోరు తెలంగాణ):** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సి ఎస్ ఈ బి) యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

## పాల్వంచ ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ,మే 01 (పోరు తెలంగాణ):** పాల్వంచ ఆశ్రమ బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, చేయవలసిన మరమత్తులు గురించి పూర్తి వివరాలను ప్రధాన ఉపాధ్యాయులు బద్రుని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పున ప్రారంభం నాటికి పాఠశాలల్లో అన్ని సమస్యలు మరియు మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనానికి రంగులు వేయడం కొరకు ఎంత ఖర్చవుతుంది ఏ రంగులు వేయాలి తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ ఆశ్రమ పాఠశాలను ఎంపిక చేసి పాఠశాల భవనానికి రంగులు వేయాలన్నారు. అనంతరం ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు నూతన రంగులు వేసి పాఠశాలలో పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు నూతన హంగులతో స్వాగతం పలకాలన్నారు. ఈ పరిశీలనలో పాఠశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలనా పాటిస్తూ క్రమ-శిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి

- జిల్లా ఎస్పీ జానకి షర్మిల.
- ఇతర శాఖలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం అనేది గౌరవప్రదమైనది మరియు సవాళ్లతో కూడినది.
- జిల్లా పోలీస్ సిబ్బంది తో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.



గురువారం రోజు ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది తో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేకంగా కొత్తగా పోలీస్ స్టేషన్ కి పంపిన పరికరాల ఉపయోగం గురించి రివ్యూ నిర్వహించారు.నారి శక్తి మరియు పోలీస్ అక్క ప్రోగ్రాం లమెద్ద దానిలో పాల్గొనే వారి నీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లలో వాడే ప్రతి యొక్క అప్లికేషన్ ను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండాలని తెలియజేసారు. పోలీస్ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. గత నెలలో నిర్వహించిన మెడికల్ పరీక్షల్లో బాగంగా వైద్యులు సూచించిన సలహాలు పాటించాలని సూచించారు. దొంగతనాలు జరుగకుండా నైట్ పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. సాక్షులను కోర్టు లో ప్రవేశ పెట్టే ముందు వారికి అన్ని విధాలుగా బ్రీఫ్ చేసి నేర నిరూపణ చేసే విధంగా అన్ని సాక్ష్యాధారాలను కోర్టు లో ఉంచి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని తెలియజేసారు. మైనర్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ మీద శ్రద్ధ వహించి రోడ్ ప్రమాదాలను నివారించాలన్నారు. రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. వచ్చిన ప్రతి పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పిటిషన్ల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు. డ్యూటీ లో ప్రతిభ కనపర్చిన వారికి రివార్డులు కొరకు అప్లికేషన్ పంపమని చెప్పారు. నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలి అని అన్నారు. ప్రజలకు దగ్గరై నేరాలు చేయకుండా అవేర్నెస్ ప్రోగ్రాముల ద్వారా వారిని చైతన్యపరచాలన్నారు. ఈ సెట్ కాన్ఫరెన్స్ లో ఏ.ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏ.ఎస్పి రాజేష్ మీన ఐపిఎస్, జిల్లాలోని అందరూ ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఐటీ, డి.సీ.ఆర్.బీ, మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భైంసా లో మేడే కార్మిక దినోత్సవం



నిర్మల్ / భైంసా / మే 1 ( పోరు న్యూస్) జిల్లా ప్రతినిధి.

మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా భైంసా తాసిల్దార్ ఆఫీస్ ముందర ఐలమ్మ గద్దె వద్ద ఎర్ర జెండా ఎగరేసిన జన సేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు.కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియ చేస్తూ ఆయన మాట్లాడుతూ కార్మికులు 8 గంటలు పని చెయ్యాలి కాని యాజమాన్యం చట్టానికి వ్యతిరేకంగా ఎక్కువ గంటలు పనిచేయించుకుంటున్నారు .కార్మికుడు లేకుంటే అస్సలు ఉత్పత్తి జరగదు.అలాంటి శ్రామికుడికి ఎక్కడ గుర్తింపు లేదు.మహిళ కార్మికులకు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు,భద్రత లేదు. పని చేస్తున్న దగ్గర ఉద్యోగ భద్రత,కనీస వేతనం,పనికి తగ్గ ప్రతిఫలం దక్కడం లేదు.కార్మికుడికి పిఎఫ్ సౌకర్యం కల్పించడం లేదు ఆరోగ్య భద్రత లేదు.వలస కార్మికులకు రక్షణ కల్పించాలి.పేద మధ్య తరగతి కుటుంబాలకు పని కల్పించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి వారికి న్యాయం చేయాలని జన సేన పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమం లో రమేష్,నవీన్,ముఖేష్,మహమ్మద్ రఫీ,వినోద్, లక్ష్మణ్,ముత్యం జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

పోరు తెలంగాణ నెక్కొండ 01మే

నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) ఈదునూరి సాయిలు ఆధ్వర్యంలో మేడే జెండా కార్యక్రమం జరిగినది కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం అనంతరం మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం 14 నుండి 16 గంటల పని విధానం తగ్గించాలని వేల మందితో జరిగిన పోరాటంలో ఆనాడు ప్రాణ త్యాగం చేసిన ఆరుగురు కార్మికుల రక్తంలో నుంచి పుట్టిన జెండా ఎర్ర జెండా అని కార్మికుల హక్కుల కోసం 8 గంటల పని విధానం కోసం పోరాడిన జెండా నేటికీ స్ఫూర్తిదాయకమని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బడా కార్పోరేట్ పెట్టుబడిదారులకు లాభాలు కల్పించాలని తహతలాడుతుంది పెట్టుబడదారుల దోపిడీకి ఎటువంటి ఆ పంటం కలపకుండా చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించింది బిజెపి ప్రభుత్వం లౌకిక ప్రజాతంతా విలువలను మట్టుబెట్ట చూస్తున్నాయని మతతత్వ నయా ఉదారవాద విధానాల కోసం కార్పొరేట్ మతోన్మాద కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ సర్కారు29




కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగో లేబర్ కోడులుగా అమలు చేయడానికి దూసుకొస్తున్న తరుణంలో కార్మిక వర్గం అంతా ఐక్యతతో ముందుకు సాగాలని చికాగో నగరంలో అసువులు బాసిన అమరులకు త్యాగాలకి జోహార్లుతెలుపుతూ వాళ్ళ స్ఫూర్తితో కార్మిక వర్గమంతా హక్కుల సాధన కొరకు పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో అధ్యక్షులు భూక్య నరేష్ ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు నాయకులు మెరుగుమదార్ చెరుకు ప్రభాకర్ సింగం హైమా సింగం ఉపేంద్ర కనకం కృష్ణ బస్కే శ్రీను దేవేందర్ మోహన్ భాస్కర్ బిరు ప్రకాష్ మట్టి కృష్ణ ఇటికాల సాంబరాజు బీరు రమేష్ శ్రీను యాకయ్య కర్ణాకర్ వెంకటేష్ మహేష్ జి రాజు ఎం రాజు లక్ష్మణ్. నాగమ్మ రాధిక సబిత బుజ్జమ్మ యాగలక్ష్మీ కల సుజాత ఎలీష రామ్మూర్తి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే జెండాను ఎగరేసిన విద్యుత్ సిబ్బంది



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం రోజున బాల్కొండ విద్యుత్ సెక్షన్ ఆఫీసులో మేడే జెండాను ఎగురవేయడం జరిగింది , సెక్షన్ లీడర్ అయినటువంటి నరేందర్ జెండాను ఎగురవేయడం జరిగింది ,ఇట్టి కార్యక్రమంలో బాల్కొండ విద్యుత్ సిబ్బంది లక్ష్మణ్ ,సంతోష్ , గంగాధర్ . మల్లేష్. కంచేటి. సత్యం. నవీన్. యాదగిరి. విట్టల్. సోమయ్య తదితరులు పాల్గొన్నారు ,